w

# కర్బన సమ్మేళనాల రసాయనశాస్త్రం

ప్రధానాంశాలు:

- కార్బన్ రూపాంతరాలు
- కార్బన్ ఆక్సైడ్‌లు
- కార్బన్ అసమానత, కర్బన పదార్థాల వనరులు
- హైడ్రోకార్బన్‌లు
- ప్రమేయ సమూహాలు గల ఇతర కర్బన పదార్థాలు

## కార్బన్ రూపాంతరాలు

**రూపాంతరత:** ఒకే మూలకం రెండు లేదా అంతకన్నా ఎక్కువ రూపాలను కలిగి ఉండటాన్ని రూపాంతరత అంటారు. కార్బన్ ముఖ్య రూపాంతరాలు 1)వజ్రం 2) గ్రాఫైట్ 3) బక్‌మినిస్టర్ ఫుల్లరిన్ 4) దీపాంగారము

**వజ్రము:**



- వజ్రము ఒక స్ఫటిక రూప ఘన పదార్థం. ఇది అత్యంత ఖరీదైన రత్నము.
- దీని సాంద్రత 3.51గ్రా/సెం.మీ.$^3$ వక్రీభవన గుణకము 2.41.
- ఇది అధమ ఉష్ణ, విద్యుత్ వాహకము.
- వజ్రంలో నాలుగు కార్బన్‌పరమాణువులు చతుర్ముఖీయ ఆకారంలో అమరి ఉంటాయి.
- దీనిలో C-C బంధ దూరము 1.54 A°, బంధకోణము 109° 28'

w

w

## గ్రాఫైట్ :



- ఇది నల్లటి మెత్తటి స్ఫటిక రూప ఘనపదార్థం
- ఉత్తమ ఉష్ణ, విద్యుత్తు వాహకము.
- దీని సాంద్రత 2.25గ్రా/సెం.మీ.$^3$
- గ్రాఫైట్‌లో కర్బన పరమాణువులు షట్కోణకృతితో వలయాలను ఏర్పరిచి ఈ వలయాలన్నీ కలిసి ఒక పొరలాగ ఏర్పడును.
- C-C బంధ దూరం 1.42 A°, బంధ కోణం $120^0$
- రెండు గ్రాఫైట్ పొరల మధ్య దూరం 3.35 A°

## బక్ మినిస్టర్ ఫుల్లరిన్($C_{60}$)





- ఇది ఫుట్‌బాల్ వంటి నిర్మాణము కలిగి, 12 పంచకోణాకృతి, 20 షట్కోణాకృతి గల కర్బన వలయాలను కలిగిఉండును.
- దీనిలో 60 కార్బన్ పరమాణువులు మొత్తం 32 వలయాలలో అమరిఉంటాయి.

w

w

## కార్బన్ యొక్క ఆక్సైడ్‌లు

కార్బన్ ముఖ్య ఆక్సైడ్‌లు  కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్

**కార్బన్ మోనాక్సైడ్ (CO):**

ఇది పరిశ్రమల నుంచి, మోటారు వాహనాల నుంచి వెలువడే పొగలో ఎక్కువగా ఉండే ఒకరకమైన విషవాయువు.

**కార్బన్‌డైఆక్సైడ్ ($CO_2$):**

ఇది గాలిలో 0.03% వరకు ఉంటుంది. ఇది దహన క్రియ, శ్వాసక్రియ, క్విణ్వ ప్రక్రియల్లో ఉప ఉత్పన్నము.

**కార్బన్ డయాక్సైడ్ తయారీ :**

కార్బన్‌ను ఆక్సిజన్‌లో మండించడం ద్వారా లేదా లోహకార్బోనైట్‌లు, బైకార్బొనేట్‌లను వేడిచేయడం ద్వారా కార్బన్ డయాక్సైడ్‌ను తయారు చేస్తారు.

**కార్బన్ డయాక్సైడ్ ఉపయోగాలు:**

- శీతలపానీయాలు, సోడానీరు మొదలైనవాటిని తయారుచేయడానికి
- ఉతికేసోడా, వంటసోడా ($NA_2C0_3$) తయారీలోనూ
- నిప్పును ఆర్పే యంత్రాల్లోనూ కార్బన్ డయాక్సైడ్‌ను వాడుతారు.

**"ఘన కార్బన్ డయాక్సైడ్‌ను పొడిమంచు అంటారు "**

## కార్బన్ అసమానత, కర్బన పదార్థాల సమ్మేళనాలు

కార్బన్‌కు ఉన్న 3 అసమాన ధర్మాలైన కాటనేషన్, సాదృశ్యత, బహుబంధాలను ఏర్పరచడం వల్ల కార్బన్ అసంఖ్యాకమైన సమ్మేళనాలను ఏర్పరుస్తుంది.

**కాటనేషన్:**

ఒక మూలకంలోని పరమాణువులు ఒకదానితో ఒకటి కలిసి పొడవైన గొలుసుల్లా ఏర్పడడాన్ని కాటనేషన్ అంటారు.

**సాదృశ్యత:** ఒకే అణు ఫార్ములా కలిగి, వివిధ నిర్మాణాత్మక ఫార్ములాలు గల సమ్మేళనాలను సాదృశ్యాలని, ఈ దృగ్విషయాన్ని సాదృశ్యత అని అంటారు.

**ఉదా:**

$$CH_3 - CH_2 - CH_2 - CH_3 \; , \; CH_3 - \underset{}{\overset{\displaystyle CH_3 \atop |}{CH}} - CH_3$$

w

w

**బహుబంధాలను ఏర్పరుచుట:** రెండు కర్బన పరమాణువులు వాటి మధ్య బహుబంధాలను ఏర్పర్చుకోగలవు.

**ఉదా:**

$$CH_3 - CH_2 - CH_2 - CH_3 \text{ , } CH_3 - CH = CH_3 - C \equiv CH$$

**కర్బన పదార్థాల వనరులు:** మొక్కలు సహజవాయువు కలప, బొగ్గు, పెట్రోలియం, మొదలైనవన్నీ కర్బన పదార్థాల ముఖ్య వనరులు.

**పెట్రోలియం :** వృక్షాల, జంతువుల అవశేషాలు భూపొరల్లో వియోగం చెందడం ద్వారా ఏర్పడిన కర్బన పదార్థాల మిశ్రమమే పెట్రోలియం.

**బొగ్గు:** వాయు రహిత స్థితిలో వృక్ష, జంతుజాలాల అవశేషాలు భూపొరల్లో నిక్షిప్తమై వియోగం చెందడం ద్వారా బొగ్గు ఏర్పడుతుంది.

## హైడ్రోకార్బన్‌లు

కార్బన్, హైడ్రోజన్‌లను మాత్రమే కలిగియున్న కర్బన పదార్థాలను హైడ్రోకార్బన్‌లు అంటారు.

**హైడ్రోకార్బన్‌ల వర్గీకరణ :**




w

ఎరోమాటిక్ సమ్మేళనాలకు ఉదాహరణ బెంజిన్($C_6H_6$)

**బెంజీన్ నిర్మాణం:**




## ఆల్కేనులు

ఆల్కేనుల సాధారణ ఫార్ములా $C_nH_{2n+2}$

**ఉదా:**

$CH_4$ – మీథేన్

$C_2H_6$ – ఈథేన్

$C_3H_8$ – ప్రోపేన్

$C_4H_{10}$ – బ్యుటేన్

$C_5H_{12}$ – పెంటేన్

$C_6H_{14}$ – హెక్సేన్

**మీథేన్ తయారీ:** అల్యూమినియం కార్బైడ్ జల విశ్లేషణం ద్వారా మీథేన్‌ను తయారుచేయవచ్చు.

$Al_4C_3 + 12H_2O \rightarrow 3CH_4 + 4Al(OH)_3$

**ధర్మాలు:**

1. 1–5 కర్బన పరమాణువులు గల ఆల్కేనులు వాయువులు, 6–10 కర్బన పరమాణువుల గలవి ద్రవాలు, 10 కంటే ఎక్కువ కర్బన పరమాణువులు గలవి ఘన పదార్థాలు
2. ఇవి ప్రతిక్షేపణ చర్యలలో పాల్గొంటాయి.

**ఉదా:**

$CH_4 + Cl_2 \rightarrow CH_3Cl + HCl$
$CH_3Cl + Cl_2 \rightarrow CH_2Cl_2 + HCl$
$CH_2Cl_2 + Cl_2 \rightarrow CHCl_3 + HCl$

$CHCl_3 + Cl_2 \rightarrow CCl_4 + HCl$

**ఆల్కేనుల ఉపయోగాలు:**

1. ఆల్కేనులు ఇంధనాలుగా ఉపయోగపడతాయి
2. ద్రవ ఆల్కేనులు మంచి ద్రావణులు
3. అనేక రకాలైన కర్బన పదార్థాల సంశ్లేషణలో ఆల్కేన్‌లే ప్రారంభ పదార్థాలు
4. మిథనోల్, ఇథనోల్, హైడ్రోజన్‌ల తయారీకి ఆల్కేనులు ఉపయోగపడతాయి.

## ఆల్కీనులు

- కనీసం ఒక ద్విబంధం కలిగిన అసంతృప్త హైడ్రోకార్బన్‌లను ఆల్కేనులు అంటారు.

  వీటి సాధారణ ఫార్ములా $C_nH_{2n}$

**ఉదా:**

$C_2H_4$ ---- ఈథీన్(ఇథిలిన్)

$C_3H_6$ ---- ప్రోపీన్

$C_4H_8$ ----బ్యూటీన్

$C_5H_{10}$ ---- పెంటీన్

$C_6H_{12}$ ---- హెక్సీన్

**ఇథిలిన్ (ఈథేన్) తయారీ:**

- క్లోరో ఈథేన్ పైన ఆల్కహాల్‌లో కరిగించిన KOH చర్యలవలన ఈథేన్ తయారుచేయవచ్చు.

  $C_2H_5Cl + KOH \rightarrow C_2H_4 + KCl + H2O$

**ఆల్కీనుల ధర్మాలు:**

1. 3 కర్బన పరమాణువుల వరకు గల ఆల్కీనులు వాయువులు, 4–13 కర్బన పరమాణువులు గల ఆల్కీనులు ద్రవాలు, 13 కన్నా ఎక్కువ పరమాణువులు గలవి ఘన పదార్థాలు.
2. ఇవి సంకలన చర్యలో పాల్గొంటాయి.

**ఉదా:** $H_2C = CH_2 + H_2 \rightarrow C_2H_6$

$H_2C = CH_2 + Cl_2 \rightarrow ClCH_2 - CH_2Cl$

**పాలిమరీకరణం:**

- ఆల్కీనులు పాలిమరీకరణం చెంది పొడవైన గొలుసులు గల పాలిమర్‌లుగా ఏర్పడుతాయి.

  $n(CH_2 = CH_2) \rightarrow$ $-[-C_2H_2 -- C_2H_2-]_n--$

w

**ఆల్కీనుల ఉపయోగాలు :**

- పాలిమర్ల తయారీలో ఉపయోగిస్తారు
- ఆల్కహాల్ తయారీలో ఉపయోగిస్తారు.
- గాలితో కలిపిన ఇథిలీన్‌ను మత్తుమందుగా ఉపయోగిస్తారు.

## ఆల్కైనులు

– కర్బన పరమాణువుల మధ్య త్రి బంధము గల అసంతృప్త హైడ్రో కార్బన్‌లను ఆల్కైనులు అంటారు. వీటి సాధారణ ఫార్ములా $C_nH_{2n-2}$

**ఉదా:**

$C_2H_2$ ---- ఇథైన్ (ఎసిటలీన్)

$C_3H_4$ ---- ప్రోపైన్

$C_4H_6$ ---- బ్యుటైన్

$C_5H_8$ ---- పెంటైన్

$C_6H_{10}$ ---- హెక్సైన్

**ఇథైన్: (ఎసిటలీన్ తయారీ) :**

– కాల్షియం కార్బైడ్‌ను జల విశ్లేషణము చెందించడం ద్వారా ఎసిటలిన్ తయారుచేయవచ్చు.

$CaC_2 + 2H_2O \rightarrow HC = CH + Ca(OH)_2$

**ఆల్కైనుల ధర్మాలు:**

1. మూడు కర్బన పరమాణువుల వరకు గల ఆల్కైనులు వాయువులు, 4 నుంచి 11 వరకు ద్రవాలు, 11కంటే ఎక్కువ కర్బన పరమాణువులున్న ఆల్కైన్‌లు ఘన పదార్థాలు
2. ఆల్కైనులు సంకలన చర్యలో పాల్గొని సంతృప్త పదార్థాలను ఏర్పరుచును.

   $HC = CH + 2H_2 \rightarrow C_2H_6$

   $HC = CH + 2Cl_2\ Cl_2CH - CHCl_2$
3. ఎసిటలిన్ ఆక్సిజన్‌లో మండి నీరు, కార్బన్‌డయాక్సైడ్‌లను ఏర్పరుస్తుంది. ఈ చర్యలో అధిక ఉష్ణము వెలువడును. అందుచే వెల్డింగ్‌లలో ఉపయోగిస్తారు.

**ఆల్కైనుల ఉపయోగాలు:**

1) ఎసిటలిన్‌ను వెల్డింగ్‌లలో ఉపయోగిస్తారు.

2) కాయలను కృత్రిమంగా త్వరగా పండ్లుగా మార్చుటకు ఎసిటలిన్ వాయువును వాడుతారు

w

w

## ప్రమేయ సముహాలుగల ఇతర కర్బన పదార్థాలు

– కార్బన్, హైడ్రోజన్‌తోనేకాక N, O, S, హాలోజన్, మొదలైన ఇతర పరమాణువులతో కూడా పదార్థాలనేర్పరచగలదు. కార్బన్‌ను, దానితో కలిసియున్న ఇతర పరమాణువులను కలిపి ఒక ప్రమేయ సమూహం అంటారు. ఒక్కొక్క ప్రమేయ సమూహం ఒక్కొక్క రకమైన ప్రత్యేక ధర్మాలను ప్రదర్శిస్తుంది.

### కొన్ని ప్రమేయ సమూహాలు, వాటి ఫార్ములాలు

| ప్రమేయ సమూహం ఫార్ములా | ప్రమేయ సమూహం పేరు | ఉదాహరణ |
|---|---|---|
| C – OH | ఆల్కహాల్ | $CH_3OH$ |
| C – CHO | ఆల్డిహైడ్ | $CH_3CHO$ |
| C – C=O | కీటోన్ | $CH_3$– CO – CH3 |
| C – COOH | ఆమ్లం | $CH_3COOH$ |
| - C – O – C - | ఈథర్ | $CH_3$– O – CH3 |
| - C – $NH_2$ | ఎమైన్ | $C_3H_7NH_2$ |
| – C – COOR | ఎస్టర్ | $CH_3COOC_2H_5$ |